ప్రజాశక్తి





శుక్రవారం 26 డిసెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

కీలక శాఖల్లో వసూల్ రాజాలు

- కూటమి ప్రభుత్వంలో పెరిగిన అవినీతి
- పలు శాఖల్లో అనధికారిక ఉద్యోగుల క్రియాశీలక పాత్ర

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకపోవడం, క్షేత్రస్థాయి సిబ్బంది నియామకానికి అనుమతి ఇవ్వకపోవడం, ఔట్ సోర్సింగ్ నియామకాలపై ప్రతిష్టంభన వెరసి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో అనధికారిక ఉద్యోగుల సంఖ్య పెరిగిపోతోంది. ఆయా శాఖల్లో జరిగే చిన్నపాటి తప్పులను అధికారులు అనధికారిక ఉద్యోగులపై మోపి తమ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాలకు అనుమతి ఇవ్వడం లేదనే నెపంతో వసూళ్లకు కూడా కొంతమంది అనధికారిక ఉద్యోగులను నియమించుకుంటున్నారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలతో అనధికారిక ఉద్యోగులు బేరసారాలు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్‌శాఖ కార్యాలయంలో అవినీతి విచ్చలవిడిగా జరుగుతోంది. ఫీజుటు ఫీజుతో పాటు సంబంధిత ఆస్తుల విక్రయదారులకు ఉన్న లోపాలను గమనించి అనధికారికంగా రూ.లక్షల్లో వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో కొన్ని అక్రమ రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి. తహశీల్దార్ల కార్యాలయాలలో వివిధ రకాల ధ్రువపత్రాల కోసం వచ్చే వారికి వేగంగా పనులు కావాలంటే సంబంధిత ధ్రువపత్రాలకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారు. సచిలవాలయాల్లో చేయాల్సిన ప్రక్రియ అంతా తహశీల్ధార్ కార్యాలయాల్లో పూర్తి చేసి 24 గంటల్లో తహశీల్దార్ సంతకంతో అందచేస్తున్నారు.



సొమ్ములు చెల్లించని వారికి కనీసం 15 రోజుల నుంచి 20 రోజుల వరకు వేచిచూడాల్సిందే. పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆస్తుల రిజిస్ట్రేషన్ తరువాత పేరు మార్చాలన్నా ఆస్తి విలువను బట్టి తహశీల్దార్ కార్యాలయాల్లో రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు.

గత ప్రభుత్వంలో కన్నా కూటమి ప్రభుత్వంలో కార్యాలయాల్లో లంచాల బెడద బాగా పెరిగిందని ఇటీవల కొంత మంది కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన ఉన్నతాధికారులతో చర్చిస్తానన్నారు. ఖఖాజా కార్యాలయాల్లో ఉద్యోగుల రిటైరుమెంట్ బెనిఫిట్స్ మంజూరు కావాలన్నా, ఉద్యోగి చనిపోతే మట్టి ఖర్చులకు వచ్చే స్వల్ప మొత్తం మంజూరు కావాలన్నా, వివిధ రకాల బిల్లులు మంజూరు కావాలన్న ఎంతో కొంత చేయి తడపాల్సిందే. వీటిన్నింటిని దిగువ స్థాయి ఉద్యోగులు లేక అనధికారికంగా పనిచేసే వారిని ఉపయోగించుకుంటున్నారు. మునిసిపాలిటీల్లో టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాల్లో అనధికారిక ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పనిచేస్తున్నారు.. వీరు ఎక్కడ ఉంటారో కూడా ఉన్నతాధికారులు పసిగట్టలేరు. ఆయా శాఖల ఉద్యోగులు, అధికారులు తరుపున వసూలు రాజాలుగా మారిపోతున్నారు. గుంటూరు కార్పొరేషన్‌లో ఒక్కో విభాగంలో సగటున ఐదుగురు వరకు అనధికారిక వసూలు రాజాలు కొనసాగుతున్నారు. వీరికి కార్పొరేషన్ జీతాలు ఇవ్వకపోయినా ఆయా విభాగాల అధికారులే నజరానా సమర్పిస్తుంటారు. అధికారికంగా వసూలులోనే కార్పొరేషన్ ఖాజానాకు గండిగొట్టిన రెవెన్యూ సెక్షన్‌లోని ఉద్యోగులను కమిషనర్ పులి శ్రీనివాసులు ఇటీవల చర్యలు తీసుకున్నారు. రేషన్ మాఫియా నుంచి పౌరసరఫరాల శాఖకు నెలవారీ మూమూళ్ల వసూలు .జోరుగా సాగుతోంది. రేషన్ డీలర్ల నుంచి డిప్యూటీ తహశీల్దార్లకు ఫిక్స్‌డ్ మామూళ్లు వెళ్తున్నాయనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. గుంటూరు, తెనాలిలో ఒక ధర, గ్రామాల్లోని డీలర్ల వద్ద మరో ధరను నిర్ధారించుకుని వసూళ్లకు పాల్పడుతూ రేషన్ బియ్యాన్ని యథేచ్ఛగా ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు తరలిపోయేలా సహకరిస్తున్నారు.



రాజధాని పనుల్లో మరింత వేగం

వాజ్‌పేయి జ్ఞాపకాలకు గుర్తుగా స్మృతివనం : సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని నిర్మాణ పనుల్లో వేగం పెంచాం... ఇంకా గేరు మార్చుతాం...మరింత వేగంతో పనులు త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేస్తాం.. అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. క్వాంటమ్ వ్యాలీతో అమరావతి ప్రారంభమవుతుందన్నారు. అమరావతి రాజధానిలోని వెంకటపాలెంలో గురువారం మాజీ ప్రధాని ఎ.బి.వాజ్‌పేయి విగ్రహావిష్కరణలో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో కలసి సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన సుపరిపాలన దినోత్సవం బహిరంగ సభలో సిఎం ప్రసంగించారు. వాజ్‌పేయి జీవిత విశేషాలపై సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. దేశానికి ఆయన అందించిన సేవలు, చరిత్ర, చేసిన మంచి పనులు ప్రజలకు గుర్తుండేలా స్మృతివనం ఏర్పాటు చేస్తామని చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని సాధారణ కుటుంబంలో జన్మించిన వాజ్‌పేయి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని, 10 సార్లు లోక్‌సభకు, 2 సార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారని చెప్పారు. పిపిపి విధానంలో జాతీయ రహదారులు, టెలికామ్ సెక్టార్‌లో డీరెగ్యులేషన్ ప్రారంభించి ప్రగతికి పునాది వేశారన్నారు. పిపిపి విధానంలో దేశం అభివృద్ధి అవుతుందన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ జీవిత కాలం విలువలతో, సిద్ధాంతాలతో కూడిన రాజకీయం చేసి సుపరిపాలనకు సరికొత్త నిర్వచనం చెప్పిన వ్యక్తి అటల్ బిహారీ వాజ్ పేయి అని అన్నారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ దార్శనికుడు, రాజనీతిజ్ఞుడుగా వాజ్ పేయి అని కొనియాడారు. కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు పి.నారాయణ, సత్యకుమార్ యాదవ్, ఎంపీ సిఎం రమేష్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, గళ్లా మాధవి, సుజనాచౌదరి పాల్గొన్నారు.

ఉపాధి చట్టం పునరుద్ధరణ కోసం 26, 27 తేదీల్లో వినతులు

ప్రజాశక్తి-గుంటూరు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వి బిజీ రాంజీ 2025 ఉపాధి హామీ పథకంపై అవగాహన పేరుతో 26, 27 తేదీల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో పాత చట్టం పునరుద్దరణకు వినతిపత్రాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ కార్మికులు, చిన్న, సన్నకారు రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. కొత్త చట్టాన్ని రద్దు చేసి, ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్‌ను పునరుద్దరించి, బలోపేతం చేయాలని, పనిదినాలు వంద నుండి 200 రోజులకు పెంచి తగిన నిధులు కేటాయించాలని, కనీస వేతనం రూ.700కు తక్కువ కాకుండా ఇవ్వాలని, వేతన చెలింపులు ఆలస్యం లేకుండా చెల్లించాలని తదితర డిమాండ్లతో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు, కౌలు రైతు సంఘాలు, సిఐటియు సంయుక్తంగా వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.


తొలిరోజు విజేత వేల్వూరు జత

నరసరావుపేటలో ఒంగోలు జాతి ఎడ్ల పందేలు ప్రారంభం

ప్రజాశక్తి - పల్నాడుజిల్లా

నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో ఐదురోజుల పాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల పందేలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు పళ్ల వేయని, పాలపళ్ల విభాగంలో 25 జతలు 2లో

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ





హత్యకేసులో ఇద్దరు అరెస్టు.. బహిరంగంగా కోర్టుకు...!

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని అంజిరెడ్డి కాలనీ సమీపంలో అరటి తోటలో ఈనెల 18న జరిగిన ఆటోడ్రైవర్ వెంకటేశ్వరరావు హత్య కేసులో ఇద్దర్ని పోలీసులు అరెస్టు చేశారు. వీరిని తాడేపల్లి పోలీస్‌స్టేషన్ నుంచి బోసుబొమ్మ సెంటర్ వరకు బహిరంగంగా నడిపించుకుంటూ తీసుకెళ్లారు. నేరాలకు పాల్పడే వారికి చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందనే విషయం ప్రజలకు తెలపడానికి నడిరోడ్డుపై నడిపిస్తూ కోర్టుకు తీసుకెళ్లామని పోలీసులు చెప్పారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే సహించబోమన్నారు.





ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - క్రోసూరు

మండల పరిధిలోని గ్రామాల్లోని గురువారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రోసూరులోని లూథరన్ చర్చిలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కాంద్రు కాశయ్య, ఆయన కుమారుడు కాంద్రు మైసూర్ బాబు ఆధ్వర్యంలో 10 కిలోల కేక్‌న్ కట్ చేశారు. చర్చి ఫాస్టర్ మాచర్ల సుందర రావు, సంఘ పెద్దలకు దుస్తులు పంపిణీ చేశారు. అనుముల పూర్ణచంద్రరావు, చిలక రవి, హస్సను, అనుముల వెంకట్రామిరెడ్డి, దుద్దుల యోహాను, డాక్టర్ షరీఫ్, నలజాల కోటేశ్వరరావు, మన్నెం చంటి, జుజ్జురి వెంకటరావు పాల్గొన్నారు. క్రోసూరు ఇమ్మానియేలు లూథరన్ శతవార్షిక దేవాలయలో మాజీ ఎమ్మెల్యే నంబూరి శంకరరావు హాజరై అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సుందరరావు, విజయ్ మనోహర్, గార్లపాటి దాసు, మనోహర్, వెలది అప్పారావు, అక్బర్, ఖాదర్, చిన్న పాల్గొన్నారు.



తాళ్లపల్లి సర్పంచ్ దేరంగుల కోటేశ్వరరావుకు పితృవియోగం

ప్రజాశక్తి - విజయపురిసౌత్


తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ దేరంగుల కోటేశ్వరరావు తండ్రి పెద్ద నారాయణ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన భౌతికకాయాన్ని మాజీ జెడ్పిటిసి శేరెడ్డి గోపిరెడ్డి, ఇతర టిడిపి నాయకులు గురువారం సందర్శించి నివాళులర్పించారు. సర్పంచ్ కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో రామిశెట్టి సైదారావు, గుండెబోయిన సాంబశివరావు, అన్నెం శౌరెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, వెంకటేష్ నాయక్ ఉన్నారు.

సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి ఇన్నోవేషన్ క్యాంపస్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సంయుక్తంగా ఇన్నోవేషన్ క్యాంప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ ఇంచార్జి బి.రాజశేఖర్ తెలిపారు. నగరంలోని శాంసంగ్ ఇన్నోవేషన్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. నగరంలోని డీఐఈటీ కళాశాలలో వరుసగా నిర్వహించిన సన్మాన కార్యక్రమాలతో, సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ (ఎస్ఐసి) కార్యక్రమం కింద భవిష్యత్ సాంకేతిక నైపుణ్యాల కల్పనలో తన వేగాన్ని మరింతగా పెంచింది అని తెలిపారు. ఈ సంవత్సరం విజ్ఞాన్ కళాశాల నుండి 500 మంది, డీఐఈటీ కళాశాల నుండి 250 మందికి, ఈ కార్యక్రమం కింద మొత్తం 750 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయబడ్డాయిఅని తెలిపారు. ఇది సాంకేతికత ఆధారిత భవిష్యత్తు కోసం యువతను సిద్ధం చేయాలనే సామ్‌సంగ్ లక్ష్యంలో మరో మైలురాయిని సూచిస్తుందని తెలిపారు.





ఎడ్ల యజమానులకు జ్ఞాపిక బహుకరిస్తున్న టిడిపి సీనియర్ నాయకులు మద్దుకూరి బ్రహ్మయ్య తదితరులు.. ఎన్టీఆర్, డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, కన్నా లక్ష్మీ నారాయణ, ఇతర నాయకులు

తొలిరోజు విజేత వేల్పూరు జత

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొనగా ప్రతి ఎడ్ల జత యజమానులకు జ్ఞాపిక, అందజేసి నిర్వాహకులు సత్కరించారు. మొదటి 9 స్థానాల్లో నిలిచిన ఎడ్ల జతలకు నగదు బహుమతి జ్ఞాపిక అందజేశారు.

పల్నాడు జిల్లా, అచ్చంపేట మండలం, వేల్పూరు గ్రామానికి చెందిన ఎస్ఎస్ఆర్ బుల్స్ శావల గోపికృష్ణ ఎడ్ల జత 10 నిముషాల వ్యవధిలో 3471.09 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానంలో నిలిచి రూ.20 వేల బహుమతిని సాధించాయి. ద్వితీయ స్థానంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఎడ్ల జత 3319.06 అడుగుల దూరం లాగి రూ.18 వేలను, 3వ బహుమతిని ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, నందలూరు గ్రామానికి చెందిన డిపిఆర్ బుల్స్ సంద్ర వెంకటేశ్వర్లు ఎడ్ల జత 3300 అడుగుల దూరం లాగి రూ.16 వేలను, ప్రకాశం జిల్లా, దర్శి మండలం, రాజంపల్లి గ్రామానికి చెందిన గొర్ల శివన్నారాయణ ఎడ్ల జత 3258.06 అడుగుల దూరం లాగి 4వ స్థానంలో నిలిచి రూ.14 వేలను, పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, భీమవరం గ్రామానికి చెందిన పాలేటి కోటయ్య ఎడ్ల జత 3180.06 అడుగుల దూరం లాగి 5వ స్థానంలో నిలిచి రూ.12 వేలను, 6వ స్థానంలో ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం, రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బట్టా కార్తికేయ యాదవ్ ఎడ్ల జత 3066 అడుగుల దూరం లాగి రూ.10 వేలను, కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, వల్లూరుపాలెం గ్రామానికి చెందిన చెన్నుపాటి నాగేంద్రబాబు ఎడ్ల జత 3000 అడుగుల దూరం లాగి 7వ స్థానంతో రూ.8 వేలను, పల్నాడు జిల్లా పెదకూరపాడుకు చెందిన కన్నెధార రామ్‌తేజ చౌదరి ఎడ్ల జత 2988 అడుగుల దూరం లాగి 8 స్థానంతో రూ.6 వేలను, నంద్యాల జిల్లా బండి ఆత్మకూరుకు చెందిన బి.ఎన్.ఆర్ బుల్స్ బైరెడ్డి లక్ష్మీరెడ్డి ఎడ్ల జత 2939.10 అడుగుల దూరం లాగి 9వ స్థానంతో రూ.5 వేల నగదు బహుమతిని సాధించాయి.



బౌద్ధ స్తూపం సందర్శన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణ సమీపంలోని ధనం బోడు స్థూపాన్ని గురువారం మినిస్ట్రీ ఆఫ్ పంచాయతీరాజ్ జైంట్ సెక్రెటరీ రాజేష్ కుమార్ సింగ్, తహసిల్దార్ మనోహర్, జగ్గయ్యపేట మున్సిపాలిటీ డిఈ శివకోటేశ్వరరావు, ఎఈ హనుమంతరావులతో కలిసి సందర్శించారు. 2200 సంవత్సరాలుకు పైగా చరిత్ర కలిగిన జగ్గయ్యపేట ధనం బోడు బౌద్ధ స్తూపం ప్రాముఖ్యత గురించి రాజేష్ కుమార్ సింగ్ కు వివరించారు. ఈ స్థూపాన్ని అభివృద్ధి చేయటానికి తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. సమీప బౌద్ధ స్తూపాలైన మునగచర్ల, గుమ్మడిదూరు బౌద్ధ స్థూపాలు అన్ని కలిపి పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాల్సి ఉంటుందని అధికారులు వివరించారు.



కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం(ఉంగుటూరు)

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు గురువారం గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. గుంటూరు జిల్లా అమరావతిలోని వెంకటపాలెంలో ఏర్పాటుచేసిన పూర్వపు ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పాయ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొనేందుకు ప్రత్యేక విమానంలో వచ్చిన శివరాజ్ సింగ్ చౌహాన్‌కు గన్నవరం విమానాశ్రయంలో గుడివాడ ఆర్డిఓ జి. బాలసుబ్రమణ్యం తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, గన్నవరం విమానాశ్రయం సిఎస్ఓ ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.



బడి పక్కనే బార్

ప్రజాశక్తి-కంకిపాడు

పాఠశాలలకు, దేవాలయాలకు సమీపంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయకూడదనే నిబంధనలను ప్రభుత్వం తీసుకువచ్చింది. కానీ కొందరు వ్యాపారులు నిబంధనలు తుంగలో తొక్కి వాటిపక్కన బార్లను బార్లాతెరుస్తున్నారు. పెనమలూరు మండలం గంగూరు చేపలకుండీల సెంటర్ వద్ద మెయిన్ రోడ్డు వద్ద పిల్లలు చదువుకునే స్కూలుకు పక్కనే వైన్ షాపుకు అధికారులు అనుమతులు ఇచ్చారు. వ్యాపారులు నిబంధనలు తుంగలో తొక్కి మద్యం వ్యాపారం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో 10 గంటల నుండి 9 గంటల వరకు వైన్స్, 11 గంటల వరకు బార్ అండ్ రెస్టారెంట్లు ఓపెన్ లో ఉండేవి. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక వైన్స్ 11 గంటల వరకు బార్ అండ్ రెస్టారెంట్లు 12 గంటల వరకు ఓపెన్ చేసి ఉంచేలా నిబంధనలు మార్చారు.దీంతో అక్కడ 24 గంటలూ మద్యం దొరుకుతోంది. ప్రతిరోజూ స్కూల్ పిల్లలు బార్ షాపు మీదగానే స్కూల్‌కు వెళుతున్నారు. కొందరు మందు బాబులు చేసే ఆగడాలకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్కూల్‌కు దూరంగా బార్‌ను తరలించాలని పలువురు కోరుతున్నారు.

కాకాని వెంకటరత్నంకు నివాళులు

ప్రజాశక్తి-ఉయ్యూరు

స్వాతంత్ర్య సమర యోధుడిగా, పిసిసి అధ్యక్షుడుగా భారత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన కాకాని వెంకటరత్నం నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శనీయుడని మండలంలోని ఆకునూరు గ్రామ సర్పంచ్ గోలి వసంత కుమార్ అన్నారు. కాకాని వెంకటరత్నం 53వ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామంలో ఆయన కాంస్య విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి కాక జిల్లాకు ఆయన పుట్టిన గ్రామానికి చేసిన సేవలు అనిర్వచనీ యమని కొనియాడారు. జిల్లాలో పాడి పరిశ్రమను కాపాడేందుకు ప్రసిద్ధిగాం చిన విజయ డైరీని నెలకొల్పటంలో ఆయన కీలకపాత్ర పోషించారని, అలాగే గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ జిల్లా పరిషత్ హై స్కూల్ పోస్ట్ ఆఫీస్ వంటి ఎన్నో నెలకొల్పారని ఎంతోమందికి ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాల ఆర్థిక అభివద్ధికి తోడ్పడ్డారని అన్నారు ఈ కార్యక్రమంలో కాకాని మనవడు కాకాని విజయ్ కుమార్ త్రివేది వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని 88 తాళ్లూరు గ్రామం వద్ద విద్యుత్‌షాక్‌నకు గురై రాచమంటి పున్నయ్య (45) అనే వ్యక్తి మరణించిన సంఘటన గురువారం సాయంత్రం జరిగింది. మృతుని బంధువుల కథనం ప్రకారం క్రోసూరు కు చెందిన పున్నయ్య గత కొంతకాలంగా తన భార్య ఇద్దరు పిల్లలతో 88 తాళ్లూరు గ్రామంలో గొర్రెలు మేపుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం గడ్డిమోపు ఎత్తుకొని పీసపాడు గ్రామం వైపు నుంచి వస్తుండగా కోళ్ల ఫారం వద్ద వేలాడుతున్న విద్యుత్ వైర్లకు గడ్డిమోపు తగలడంతో షాక్‌నకు గురై అక్కడికక్కడే మరణించాడు. గతంలో కూడా ఇదే ప్రదేశంలో ప్రమాదాలు జరిగినప్పటికీ విద్యుత్ అధికారులు పట్టించుకోక పోవడంతో మరో నిండు ప్రాణం బలైంది. మృతునికి భార్య కోటేశ్వరమ్మ , ఇద్దరు పిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన పున్నయ్య మరణంతో ఆ కుటుంబం శోకస ముద్రంలో మునిగిపోయింది. సంఘటన గురించి పోలీసులకు సమాచారం ఇచ్చామని బంధువులు తెలియజేశారు. ప్రభుత్వం స్పందించి పున్నయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని బంధువలు కోరుతున్నారు.

ఆగి ఉన్న వాహనాలను ఢీకొన్న ఆటో

బాలుడు మృతి - మరో ముగ్గురికి గాయాలు





ప్రజాశక్తి - వినుకొండ

క్రిస్మస్ పండుగ రోజు వినుకొండ పట్టణంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆగి ఉన్న ద్విచక్ర వాహనాలను వెనుక వైపు నుండి వచ్చిన టాటా ఏస్ ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో గుంజరి శ్రీహరి(14) తీవ్ర గాయాలతో మరణించగా, అతని సోదరుడు శ్రీకాంత్ కాలికి తీవ్ర గాయం అయింది. ప్రమాదంలో శ్రీకాంత్ బాబాయ్ డేరంగుల అంకమ్మరావు, రేణుకలు గాయపడ్డారు. శ్రీహరి మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించగా, గాయపడిన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం జరుగుతుంది. మృతుడు శ్రీహరి, అతని సోదరుడు శ్రీకాంత్, బాబాయ్ పిన్ని తెనాలి నుండి రైలు మార్గంలో వినుకొండకు చేరుకొని స్టేషన్లో ఉన్న తమ ద్విచక్ర వాహనాలపై బయలుదేరి తమ స్వగ్రామమైన ప్రకాశం జిల్లా మారెళ్ళ వెళ్లేందుకు పయనమయ్యారు. పట్టణంలోని చెక్ పోస్ట్ సెంటర్‌కు రాగానే టిఫిన్ చేసి వెళ్లేందుకు తమ ద్విచక్ర వాహనాలను ఆపగా ఆ సమయంలోనే వెనుక వైపు నుంచి వస్తున్న టాటా ఏస్ ఆటో వేగంగా వచ్చి వీరు వాహనాలను ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఘటనకు కారణమైన ఆటో డ్రైవర్ నూజెండ్ల మండలం అప్పాపురం గ్రామానికి చెందిన అంకమ్మరావుగా గుర్తించారు. ఆటో డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఘటనపై వినుకొండ పట్టణ ఎస్ఐ బాలకృష్ణ సంఘటన స్థలాన్ని సందర్శించి, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు. కాగా తమ కళ్ళ ఎదుట తన తమ్ముడు ప్రాణాలు కోల్పోవడంతో ఘటనలు గాయపడిన శ్రీకాంత్, మృతుడి బాబాయి పిన్ని, వారి బంధువులు బోరున వినిపించడం స్థానికులను కంటతడి పెట్టించింది.

తాళాలు పగులగొట్టి చోరీ

పరిశీలించిన పోలీసులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి పట్టణంలో దొంగల బెడద తీవ్రంగా ఉంది. పండుగ వేళల్లో తాళాలు వేసి ఊర్లకు వెళ్లిన ఇళ్లను పసిగట్టిన దుండగులు తాళాలు పగలగొట్టి చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్నారు. పట్టణంలోని రఘురాం నగర్ ఎక్స్టెన్షన్ ఏరియాలో కూచి సత్యవతి తమ ఇంటికి, బయట గేటుకు తాళం వేసి ఊరు వెళ్ళారు. ఇది గమనించిన దుండగులు అదే రోజు మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఎదురు ఇంటికి ఉన్న సీసీ కెమెరాలకు కూడా దొరకకుండా ఇంటి ప్రక్కన ప్రహరీ గోడ దూకి మెయిన్ డోర్ సైడ్ డోరు తాళాలు పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించారు. అంతేగాక బెడ్ రూమ్ డోర్, బీరువా డోర్ తాళాలు పగలగొట్టి విలువైన వస్తువుల కోసం వెతికారు. వాటిల్లో ఉన్న రూ.2500 చోరీ చేశారు. విలువైన వస్తువుల కోసం పైనున్న కబోర్డులు అన్నీ వెతికి బట్టలు, వస్తువులు చల్లా చదరుగా పడవేసి వెళ్లిపోయారు. మరుసటి రోజు సాయంత్రం ఇంటి పక్కన ఉన్నవారు ఇంటికి కిటికీలు తెరిచి ఉండడాన్ని గమనించి ఇంటి యజమాని సత్యవతికి ఫోన్ చేసి తెలపడంతో ఆమె వచ్చి పరిశీలించగా రూ. 2500 చోరీ చేసినట్టు తెలిసింది. దీంతో ఆమె పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా గురువారం పట్టణ ఎస్సై పవన్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది వచ్చి పరిశీలించారు. శుక్రవారం క్లూస్ టీమ్‌తో ఎంక్వయిరీ చేయించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.





పేకాట శిబిరంపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలో జూదమాడుతున్న 7గురుని ఆరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.5200, ఐదు మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకుని వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మండల పరిధి లోని నంబూరు శివారు ప్రాంతంలో పేకాట నిర్వహిస్తున్న శిబిరం పై పెదకాకాని పోలీసులు దాడులు చేసి పేకాట రాయుళ్లను చాకచక్యంగా పట్టుకున్నారు. మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటు ఉండకూడదని సీఐ టి.పి. నారాయణస్వామి ఆదేశాల మేరకు నిఘా పెట్టిన పెదకాకాని పోలీసులు గురువారం చాకచక్యంగా ఎస్ఐ డి రామకృష్ణ ఆధ్వర్యంలో హుస్సేన్ కమార్ భాష నంబూరు ప్రాంతంలో పేకాట రాయుళ్ల పై దాడులు చేసి పేకాట ఆడుతున్న వారిపై ఆకస్మిక దాడులు చేసి, ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

కోడిపందాల స్థావరంపై దాడి చేసి 7గురు పందెం రాయుళ్లను అరెస్టు చేసి, వారివద్ద నుండి రూ. 7వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు సత్తెనపల్లి రూరల్ ఎస్ఐ అమినుద్దీన్ తెలిపారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడి సమీపంలో కోడి పందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు రూరల్ ఎస్ఐ అమినుద్దీన్ సిబ్బందితో దాడిచేశారు. 7గురు జూదరులను అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పేకాట కోడిపందాలు నిర్వా హిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రభుత్వ వైద్యశాలలో రోగిపై దాడి

ప్రజాశక్తి - కొల్లిపర

మండల కేంద్రమైన కొల్లిపర ప్రభుత్వ వైద్యశాలలో ఫర్నిచర్ ధ్వంసం చేసి చికిత్స నిమిత్తం వచ్చిన రోగిపై దాడి జరిగిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు గురువారం రాత్రి ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం కొల్లిపర బీసీ కాలనీ చెందిన తోట సూర్యనారాయణ వచ్చాడు. అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దాడికి పాల్పడడంతో సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్న పాలపర్తి తిరుపతి అడ్డుకోపోగా అతనిపై దాడి చేసి ఆసుపత్రి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. కొల్లిపర ఎస్సై ఎస్ సి ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

డాక్యుమెంట్లు పోయినవి

పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం రామాపురం గ్రామం కొరటాల మస్తాన్ రావు తండ్రి వెంకటేశ్వర్లు తెలియజేయునది. కొరిటాల మస్తాన్ రావు తండ్రి వెంకటేశ్వర్లు 424/2005 మరియు 798/1950 ఒరిజినల్ డాక్యుమెంట్లు మా గ్రామం నుండి సత్తెనపల్లికి బస్సులో వెళ్ళుతుండగా పోయినవి. దొరికిన వారు ఈ క్రింది సెల్ నంబర్ కు తెలియజేయ గలరు. సెల్ : 9640185325

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) సత్తెనపల్లి.
ఓ.యస్.నెం. 143/2025

బిట్వీన్ :
కంఠంనేని హైమావతి ...వాది
వర్సెస్
షేక్ రబ్బాని ... ప్రతివాది

టు :
ప్రతివాది : షేక్ రబ్బాని, తండ్రి : షేక్ దావూద్, తురకపాలెం గ్రామం, H/o: దోకిపర్రు పోస్టు, మేడికొండూరు మండలం, గుంటూరుజిల్లా.

పై దావాలో మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 31-12-2025వ తేదీకి వాయిదా వేసివున్నారు. కావున వాయిదాతేదిన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో మీపై పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 31-12-2025
సత్తెనపల్లి.

శ్రీ చిట్టా విజయభాస్కరరెడ్డి,
న్యాయవాది, సత్తెనపల్లి.
సెల్ : 9440226993.

ఒరిజినల్ లింక్ దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, తాడికొండ గ్రామ డోర్ నెం 2-126 నందు నివాసం, కొసనం శ్రీనివాసరెడ్డి గారి భార్య కొసనం శ్రీదేవి అను నాకు చెందిన పార్టీషన్ దస్తావేజు తాడికొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నెం 2581/2018 రుగా రిజిస్టర్ కాబడిన పార్టీషన్ దస్తావేజు రీత్యా 'సి' షెడ్యూల్ దాఖలా ఆస్తి నా వాటాకు సంక్రమించి ఉన్నది సదరు ఆస్తి తాలూకు లింకు దస్తావేజును తీసుకొని ది. 24-11-2025 వ తేదీన జిరాక్స్ తెచ్చుకొను నిమిత్తము బస్టాండ్ వద్దకు వెళ్ళుతుండగా మార్గమధ్యం లో ఒరిజినల్ లింకు దస్తావేజుల నెం 153/1993 రూ గల ఒరిజినల్ లింక్ దస్తావేజుపోయినది. సదరు ఒరిజినల్ దస్తావేజు దొరికిన వారు ఈక్రింది చిరునామాకు గాని, ఫోన్ నెంబరుకు గాని తెలియపరచవలసినదిగా కోరుతున్నాను.

కొసనం శ్రీదేవి
డోర్ నెం 2 -126, తాడికొండ గ్రామం
తాడికొండ మండలం, గుంటూరు జిల్లా.
ఫోన్ నెం 095535 97284

GENERAL NOTICE
IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL (SENIOR DIVISION), TENALI
Creditor I.P. 66/2025

Between:
Madhala Durga Prasad and 6 others .... Petitioners
and
Kolluru Udaya Venkateswara Rao and others .... Respondents

To,
R1 : Kolluru Udaya Venkateswara Rao, S/o Prasada Rao, D.No. 1-33-18, Addavari Street, Nazarpet, Tenali Town.
R2 : Kolluru Pavani W/o Venkateswara Rao, D.No.1-33-18, Nazarpet, Tenali Town
R3 : Grandhi Chandra Lakshmi W/o Nageswara Rao, Pangaluru, Janakavaram Now R/o D.No. 1-33-18, Nazarpet, Tenali Town.

పై నెంబరు ఐ.పి.లో (క్రెడిటార్) నందు 1 to 7ల యొక్క బాకీ ఎగవేయవలయునను దురుద్దేశ్యముతో 1వ రెస్పాండెంటు, 2వ రెస్పాండెంటు కలిసి 3వ రెస్పాండెంటు పేర ఒక collusion దస్తావేజు నెం. 6599/2025న ది. 26-4-2025 దస్తావేజు సృష్టించి వున్నారు. సదరు దస్తావేజు సృష్టించినది కావున చెల్లనేర దనిన్నీ, సదరు దస్తావేజు set a side చేయవలసినది గానూ, 1వరెస్పాండెంటున్ను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని పై నెంబరు పిటీషనర్లు 1 to 7లు పై నెంబరు క్రెడిటార్ ఐ.పి. దాఖలు చేసివున్నారు. సదరు ఐ.పి.లో ఇంకనూ వేరెవరికైననూ ఎట్టి ఆక్షేపణలున్న యెడల ది. 02-01-2026న పై కోర్టులో ఉదయం 10-30 గం.లకు హాజరై మీరు గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో మీ పరోక్షమున ఐ.పి. తీర్మానించబడును.

వాయిదాతేది: 02-01-2026

ఇట్లు
షేక్ ఖాదర్ హుస్సేన్
తెనాలి **పిటీషనర్ల తరపు అడ్వకేట్, తెనాలి.**
సెల్ : 98488 90533

నోటీసు
మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో"
HM OP No : 50/2024

Between-
దాసరి తిరుపతమ్మ @ లక్ష్మీ తిరుపతమ్మ ....పిటీషనరు
మరియు
దాసరి సీతారామయ్య .....రెస్పాండెంటు

To
దాసరి సీతారామయ్య S/o హనుమంతరావు
బూదవాడ, గురజాల మండలం, పల్నాడు జిల్లా

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.30-12-2025న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమునందు పిటీషను విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేదీ :- 30-12-2025 **ఇట్లు**

రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.942/2024

బిట్వీన్:
కెనరా బ్యాంక్ ,వెనిగండ్ల బ్రాంచ్,
తరపున బ్రాంచ్ మేనేజర్ ...వాది
మరియు
యవర్ణ కనకా రావు. ... ప్రతివాది

టు,
యవర్ణ కనకా రావు, తండ్రి.కృష్ణ, నివాసం: డోర్ నెం.27-115, పెదకాకాని (గ్రామం & మండలం), గుంటూరు జిల్లా -522509

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:29-12-2025న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చుడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:29-12-2025

ఆత్మకూరి ప్రేమసాయి,
వాది తరపు అడ్వకేట్,
6/13బి, బ్రాడీపేట, గుంటూరు.
సెల్:94926 88463

IN THE COURT OF THE HON□BLE PRINCEPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) : TENALI
O.S No. 85/2025

Between:
Chandu Swarajya Lakshmi .... Plaintiff
V/s
Pilli Seshu Babu ..... Defendent

To;
Pilli Seshu Babu S/o Narasimha Rao
R/o. D.No: 12-21-66, Prakash Nagar, Narasaraopet town and Mandal, Palnadu Distritc.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారము కోర్టు ద్వారాను, పోస్టల్ ద్వారాను అనేకసార్లు నోటిసులు పంపిననూ, కావలయునని Aviod చేయుచున్న కారణమున, శ్రీ కోర్టువారి అర్డర్ ప్రకారము పేపరు ప్రచురణ ద్వారా మీ నోటిసుకై ది.27-01-2026 నకు వాయిదా వేసియున్నారు. సదరు తేది ఉదయం 10:30 ని॥లకు పై కోర్టువారి ఎదుట మీరు కాని మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడును.

వాయిదా తేది:27-01-2026

ఇట్లు
షేక్ ఫిరోజ్‌బాష
పేట ప్రత్యూష
వాది తరుపు అడ్వకేట్స్, తెనాలి
సెల్ నెం.955024353.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

కుక్క దాడిలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో పిచ్చి కుక్క స్వైరవిహారంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. గురువారం ఉదయం ఓ దుకాణం వద్ద నిలబడి ఉన్న ఇద్దరిపై పిచ్చి కుక్క దాడి చేసింది. గాయపడ్డ వారిని స్థానికులు సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఎమ్మెల్యే కన్నాను కలిసిన జాన్‌సైదా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

టిడిపి నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులుగా నియమితులైన షేక్ జాన్‌సైదా సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం కలిశారు. గుంటూరులోని ఎమ్మెల్యే గృహంలో కలిసి సత్కరించారు.

రేపటి నుండి జూలకల్లు జెడ్‌పి పాఠశాల వజ్రోత్సవాలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : మండలంలోని జులకల్లు జెడ్‌పి పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి వి.సుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా శని, ఆదివారాల్లో నిర్వహించే పాఠశాల వజ్రోత్సవాల (60 ఏళ్లు)పై చర్చించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ వేడుకలకు గురజాల ఎమ్మెల్యే హాజరై ప్రారంభిస్తారని, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. అనంతరం ఈ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు, ముఖ్యమైన వ్యక్తులకు సన్మానం ఉంటుందన్నారు. రెండో రోజైన ఆదివారం మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ టీజీవి కృష్ణారెడ్డి, ఎంపిపి గార్లపాటి అనసూయ వెంకటరెడ్డి పాల్గొంటారని చెప్పారు. సమావేశంలో పి.లక్ష్మీనర్సయ్య, షేక్ జమాల్, కె.శేషాద్రి, ఎన్.వెంకటేశ్వరరెడ్డి, పి.కోటిరెడ్డి, ఎల్.ఏడుకొండలు, ఎల్.శ్రీరామిరెడ్డి పాల్గొన్నారు.

ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టొద్దు

ప్రజాశక్తి - బొల్లాపల్లి (వినుకొండ) : అంజుమన్ -ఏ ఇస్లామియా సంస్థ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని పల్నాడు జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు పిఎస్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. 81.23 ఎకరాలను ముస్లిముల అభ్యున్నతి కోసం దాతలిచ్చారని, స్కిల్ డెవలప్మెంట్, లైబ్రరీ, స్కాలర్‌షిప్‌లు, విద్యాసంస్థల ఏర్పాటుకు అప్పటి అంజుమన్ ఏ ఇస్లామియా సంస్థ అధ్యక్షుడిగా ఉన్న గాలీబ్ సాహెబ్, కార్యదర్శి ఇబ్రహీం సాహెబ్ అప్పగించారని తెలిపారు. ఆ భూములకు ఇప్పుడు టెండర్లు పిలవడం సరికాదని పేర్కొన్నారు. ఇందుకు కారకులైన ఎమ్మెల్యే నజీర్ అహ్మద్‌పై చర్యలు తీసుకొని వక్ఫ్ బోర్డ్ ఆస్తులను కాపాడాలని కౌన్సిలర్ కాంట్రాక్ట్ గౌస్ బాషా, వైసిపి మైనార్టీ సెల్ నాయకులు కోరారు.

రబీకి విత్తనాలు, ఎరువుల విక్రయాలు మొదలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



విత్తన దుకాణంలో అధికారుల తనిఖీలు (ఫైల్)

పంటల సాగులో అధిక దిగుబడి సాధించాలని రైతులు కొత్త రకం విత్తనాల ఎంపికతో పాటు ఎరువులు, పురుగు మందులు అధికంగా వినియోగిస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు నకిలీ మందులు, ఎరువులు అంటగట్టే అవకాశముందని, అప్రమత్తంగా వ్యవహరిస్తే మోసపోయే అవకాశం ఉండదని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. నకిలీ ఉత్పత్తులను అంటగట్టే వారిపై తమకు సమాచారం ఇవ్వాలని రైతులకు సూచిస్తున్నారు. ఇటీవల రవాణా కార్యాలయంలో తనిఖీలు చేపట్టగా అనుమతులు లేని రూ.12 లక్షల పురుగు మందులు సీజ్ చేశారు. రబీలో నీటి వనరులున్న రైతులు దాళ్వా వరి సాగు చేస్తుండగా నీటి వనరులు లేని రైతులు శనగ, మొక్కజొన్న, పచ్చి మిరప, కూరగాయలు తదితర పంటలు సాగు చేస్తున్నారు. పంటల సాగులో భాగంగా అన్న దాతలు ఎరువులు, మందులు అధికంగా వినియోగిస్తారు. వారి అవసరాలను ఆసరాగా చేసుకొని కొందరు వ్యాపారులు నకిలీ ఉత్పత్తులను అంటగట్టే అవకాశముందని జాగ్రత్తగా ఉండాలని వ్యవసాయ, విజిలెన్స్ అధికారులు హెచ్చరిస్తున్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

నకిలీ అని తెలిస్తే ఫిర్యాదు చేయండి

దళారుల వద్ద కొనొద్దని, నకిలీ అని తెలిస్తే తమకు ఫిర్యాదు చేయాలని, ఆయా దుకాణాలను సీజ్ చేస్తామని పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.జగ్గారావు చెప్పారు. నిషేధిత పురుగు మందులు కొనుగోలు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. కొందరు ఎరువుల వ్యాపారులు దిగుబడి అధికంగా వస్తుందని నమ్మించి, అనుమతి లేని వివిధ కంపెనీల కల్తీ ఎరువులు, పురుగు మందులు అంటగట్టే అవకాశం ఉంది. ముఖ్యంగా అనుమతులు లేని దుకాణాలు, దళారుల వద్ద కొనుగోలు చేయరాదు. తక్కువ ధరకే ఇస్తున్నారని కొని వాడితే పంట దిగుబడి తగ్గడంతో పాటు భూసారం దెబ్బతింటుంది. కొనుగోలు చేసేటప్పుడు మందుల లేబుళ్లను పరిశీలించి, అవి కంపెనీ ఎరువులా లేక స్థానికంగా తయారు చేసి విక్రయిస్తున్నారా అనే విషయాలను తెలుసుకోవాలి. కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి. గ్రామాల్లో ఎవరైనా లైసెన్స్ లేకుండా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలి. మందుల లాట్ నంబర్, తయారు చేసిన తేదీ, గడువు ముగిసే తేదీ, కంపెనీ వివరాలు తెలుసుకోవాలి. దుకాణం యజమాని సంతకంతో కూడిన బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి. ముఖ్యంగా కొనుగోలు చేసిన విత్తనాలు, పురుగు మందుల సంచులపై సీలు తొలగించినట్లు గుర్తిస్తే వాటిని కొనుగోలు చేయకుండా ఫిర్యాదు చేయాలి. అధికారుల పరిశీలనలో అది వాస్తవమని తేలితే సంబంధిత డీలర్‌పై కేసులు నమోదు చేసి రైతులకు న్యాయం చేయడానికి అవకాశం ఉంటుంది. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే దుకాణం లైసెన్స్ రద్దు చేస్తాం. చదువురాని వారు తెలిసిన వారికి చూపించి నాణ్యమైనదని నిర్ధారించిన తర్వాత కొనుగోలు చేయాలి. డబ్బాపై చూపించిన ప్రకారమే మందు పిచికారీ చేయాలి లేకుంటే పంట దెబ్బతినే అవకాశం ఉంది. రైతులు మందుల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయాధికారి సూచించారు.

జీవన నాణ్యతంతా నోటి ఆరోగ్యంలోనే



ప్రజాశక్తి - సత్తెనపల్లి

నోటి ఆరోగ్యం అనేది దంతాలు, చిగుళ్లు, నాలుక, పెదవులు, నోటి లోపలి శ్లేష్మావల్కల పరిరక్షణకు సంబంధించినది. ఇది మంచిగా ఉండాలంటే దంతాలు ధృఢంగా ఉండాలి. చిగుళ్లు ఆరోగ్యంగా ఉండాలి. నోటి లోపలి భాగాలలో ఇన్ఫెక్షన్లు ఉండకూడదని దంతవైద్య నిపుణులు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ, సిబార్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ ఎన్‌పిఎం పావని తెలిపారు. 'ఆరోగ్యం అంటే వ్యాధులు లేకపోవడమే కాదు, శారీరక, మానసిక, సామాజిక రీత్యా సంపూర్ణమైన సౌఖ్యం కలిగి ఉండటం. నోటి ఆరోగ్యం అనేది వ్యక్తిగత జీవన నాణ్యతపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. శుభ్రమైన, ఇన్ఫెక్షన్ లేని దంతాలు, చిగుళ్లు, నాలుక, పెదవులు కలిగి ఉండటం మాత్రమే కాక, ఆ భాగాల పనితీరు మెరుగ్గా ఉండటమే నోటి ఆరోగ్యం. దీనివల్ల ఆత్మవిశ్వాసంతో సంభాషించగలరు. నవ్వు, హావభావాలు స్వేచ్ఛగా ప్రదర్శించగలరు. నోటి సమస్యలుంటే పెరియోడాంటల్ వ్యాధులు, దంత క్షయం, నోటి అల్సర్లు, నోటి దుర్వాసన, నోటి క్యాన్సర్ మొదలైనవి వస్తాయి.

జీవన నాణ్యత అంటే ఏమిటి?

జీవన నాణ్యత (క్వాలిటీ ఆఫ్ లైఫ్) అనేది వ్యక్తి తన ఆరోగ్యం, సామాజిక సంబంధాలు, వ్యక్తిగత లక్ష్యాలు, ఆశలు, భౌతిక పరిస్థితుల పట్ల కలిగిన సంతృప్తిని సూచించే సమగ్ర భావన. దీనిలో శరీరం ఉత్తమంగా పనిచేయగల సామర్థ్యం, మానసిక ప్రశాంతత, సామాజిక పరస్పర సంబంధాలు, ఆర్థిక స్థిరత్వం వంటి అన్ని అంశాలుంటాయి. నోటి ఆరోగ్యానికి సంబంధించిన జీవన నాణ్యత శారీరక, మానసిక, సామాజిక, ఆర్థిక అనే నాలుగు ప్రధాన కోణాల్లో ఉంటుంది.

శారీరక కోణం : పంటి నొప్పి శరీరంలోని మిగిలిన భాగాలకు వ్యాపించగలదు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే నరాలు, ఎముకలు దెబ్బతింటాయి. నమలలేకపోవడం వల్ల ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు వంటి పోషకాలు పొందలేం. నోటి లోని బ్యాక్టీరియా, శ్వాసనాళాల ద్వారా శరీరంలోకి వెళ్లి గుండె, మూత్రపిండాలకు ప్రమాదం కలిగించవచ్చు. ధూమపానం, మద్యపానం, హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పివి) వల్ల నోటి కేన్సర్ వస్తుంది.



డాక్టర్ ఎన్‌పిఎం పావని,
ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ,
సిబార్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్,
గుంటూరు.

మానసిక కోణం : నోటి సమస్యలు ఆత్మవిశ్వాసాన్ని, వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తాయి. మాట స్పష్టత ఉండదు. హాయిగా నవ్వలేరు. నొప్పులు మానసికంగా కుంగదీస్తాయి. ఉన్మాదానికీ దారితీయొచ్చు.

సామాజిక కోణం : ఇతరులతో మాట్లాడే ధైర్యం కోల్పోతారు. రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాల్లో వెనుకబడతారు. తప్పుడు స్వీయభావన కలుగుతుంది. పిల్లల విషయంలో నోటి నొప్పుల వల్ల స్కూల్ హాజరు తగ్గి చదువులు దెబ్బతింటాయి. సమూహంలో కలవలేక ఒంటరితనం పెరుగుతుంది.

ఆర్థిక కోణం : చికిత్సలు ఖరీదవుతాయి. ఉద్యోగాల్లో గైర్హాజరు పెరుగుతుంది. తక్కువ సంపాదన, ఎక్కువ వ్యయం పరిస్థితి వస్తుంది.

ఆహారపు అలవాట్లు

అధిక చక్కెరతో కూడిన పదార్థాలైన చాక్లెట్లు, శీతలపానియాలు, మిఠాయిలు ఎక్కువగా తినడం వల్ల దంతక్షయం వస్తుంది. తక్కువ నీరు తాగడం వల్ల నోరు పొడిగా మారి దుర్వాసన వస్తుంది. పండ్లు, కూరగాయలు తక్కువగా తీసుకోవడం వల్ల పోషకాల లోపం వల్ల నోటి కణజాలాల బలహీనత కలుగుతుంది. ఒత్తిడితో పాటు నిద్రలేమి, తక్కువ తినడం, బ్రషింగ్ విషయంలో అలసత్వం వల్ల నోటి ఆరోగ్యం దెబ్బతింటుంది. పిల్లలకు తల్లి పాలకు బదులుగా తీపి పదార్థాలుతో కూడిన పానీయాలు ఇవ్వడం వల్ల దంతక్షయం వస్తుంది. మహిళలకు గర్భధారణ సమయంలో హార్మోన్ల మార్పుల వల్ల చిగుళ్ల నుంచి రక్తస్రావం, ఇన్ఫ్లమేషన్, క్యావిటీస్ పెరుగుతాయి. మెనోపాజ్ సమయంలో నోరు పొడిబారుట, రుచులలో మార్పు వంటి సమస్యలు కలగవచ్చు. వృద్ధులకు అనేక ఔషధాల వాడకం వల్ల నోరు పొడిబారటం, దంత సమస్యలు, ఫంగల్ ఇన్ఫెక్షన్లు పెరుగుతాయి.

వీటన్నింటి దృష్ట్యా అన్ని దేశాలు నోటి ఆరోగ్యాన్ని ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల్లో సమగ్రంగా చేర్చాలి. పాఠశాల, కమ్యూనిటీ స్థాయిలో దంత పరీక్షల నిర్వహణ, తగినంత ఫ్లోరైడ్ ఉన్న నీటి సరఫరా, చక్కెర వినియోగాన్ని నియంత్రించే విధానాలు చేపట్టాలి. రోజూ నిద్రలేవగానె, నిద్రపోయే ముందు బ్రష్ చేయాలి. ఫ్లోరైడ్ పేస్టు వాడటం, మౌత్ వాష్, డెంటల్ ఫ్లాస్ వాడకం, నాలుకని శుభ్రంగా ఉంచడం, చిగుళ్లని మర్దనా, మితంగా చక్కెరలు, తీపి పదార్థాలు తీసుకోవడం, నీరు ఎక్కువగా తాగడం, కూరగాయలు, పండ్లు, ఫైబర్ ఎక్కువగా తీసుకోవడం నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ధూమపానం, మద్యపానం, గుట్కాలను వదిలేయాలి.

ప్రభుత్వం పాత్ర - భారతదేశంలోని పథకాలు

నేషనల్ ఓరల్ హెల్త్ ప్రోగ్రామ్ 2014లో ప్రారంభమైన కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం. అన్ని వయస్సుల ప్రజలకు నోటి ఆరోగ్య సేవల ప్రాప్తిని విస్తరింపచేయడం. ఆయుష్మాన్ భారత్ - హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ ద్వారా నోటి ఆరోగ్యాన్ని ప్రాథమిక వైద్య సేవల్లో భాగంగా కలుపుతున్నారు. వీటి ద్వారా స్క్రీనింగ్, ఆరోగ్య విద్య, రిఫెరల్స్ వంటి సేవలు అందిస్తారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ద్వారా పాఠశాలకు వెళ్లే పిల్లలలో నోటి ఆరోగ్య సమస్యలను గుర్తించి చికిత్సకు పంపించేందుకు రూపొందించిన కార్యక్రమం.

తీసుకోవాల్సిన చర్యలు

ప్రాథమిక ఆరోగ్య సేవలలో నోటి ఆరోగ్యాన్ని తప్పనిసరిగా భాగంగా చెయ్యాలి. ప్రతి వ్యక్తికి ఏడాదికి కనీసం ఒకసారి దంత పరీక్షలు ఉండేలా చేయాలి. తగినంత ఫ్లోరైడ్ కలిగిన నీరు లభించేలా చర్యలు తీసుకోవాలి. అన్ని రాష్ట్రాలు నోటి ఆరోగ్య విధానాలను రూపొందించాలి. గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన కమ్యూనిటీ డెంటల్ హెల్త్ వర్కర్లను నియమించాలి. ప్రతి ప్రభుత్వాస్పత్రిలో డెంటల్ యూనిట్, అవసరమైన యంత్రాలు, ఔషధాలు, శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉండాలి. 'నోటి ఆరోగ్యం' అనే అంశాన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో చేర్చాలి. హెల్త్ క్లబ్‌లు, స్కూల్ అసెంబ్లీలు వంటి సందర్భాల్లో ఆరోగ్య సందేశాలను పంచాలి. ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబం, ప్రతి సమాజం ఈ అంశాన్ని ఓ బాధ్యతగా తీసుకోవాల'ని డాక్టర్ పావని వివరించారు.

సహకార బ్యాంకుల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి : పెమ్మసాని

ప్రజాశక్తి - కొల్లిపర

సహకార బ్యాంకుల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గురువారం అత్తోట కొల్లిపర గ్రామాలసహకార సంఘం పాలకవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మట్లాడారు. మట్టితో సావాసం చేసే రైతన్నలకు నమస్కరిస్తూ, వైసిపి నేతల ఆశలపై నీళ్లు చల్లి కూటమి జెండాకు పట్టం కట్టిన కొల్లిపర గ్రామ ప్రజలను కొనియాడారు. డిసిసిబి బ్యాంకులో రూ. 6000కోట్లు నిధులు అందుబాటులో ఉన్నాయని అందులో రూ. 4800 కోట్లు నాబార్డ్ ద్వారా అందుతుండగా మిగిలిన రూ. 1500 కోట్లు ప్రజల నుంచి డిపాజిట్ల రూపేణా అందుతున్నాయన్నారు. ఈ నిధుల నుంచి రైతులకు ఇచ్చే రుణాలలో రూ. 1 లక్షను ఉచిత వడ్డీతో అందిస్తున్నా రన్నారు. గత ఐదేళ్లు పరిశీలిస్తే మందు, మట్టి మైనింగ్ మాత్రమే గాక చివరకు దొంగ పాస్ బుక్కులు పెట్టి బ్యాంకులను ఎంత దోచుకోవాలో అంతా దోచుకున్నారన్నారన్నారని విమర్శించారు. ఇటీవలే పలు బ్యాంకులతో సమావేశం ఏర్పాటు చేసి ఏ బ్యాంకులో అయితే లోన్లు ఇవ్వడానికి సిద్ధం ఉన్నాయో ఆ బ్యాంకులను సమన్వయపరిచి రుణాలు అందించడానికి సిద్ధపరుస్తు న్నామని తెలిపారు. ఏ బ్యాంకులు అయితే రుణాలు ఇవ్వడానికి ముందుకు రావట్లేదో, వాటిలో ఉన్న ప్రభుత్వ డిపాజిట్లను తీసి పనిచేసే బ్యాంకులకు మళ్లిస్తామని తెలిపారు. ప్రతిసంవత్సరం రెగ్యులర్‌గా వచ్చే యూరియా బస్తాల కంటే 40-50 శాతం ఎక్కువగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఈసారి అదనంగా పంపిణీ చేశామన్నారు. గతంలో భూముల ధరలు ఎలా ఉన్నాయో హైటెక్ సిటీ ఏర్పడిన తర్వాత ప్రస్తుతం ఎన్ని వందల కోట్లలో ధరలు పలుకుతున్నాయి ఒకసారి గమనించాలన్నారు. ఒక ప్రాంతంలో అభివృద్ధి జరిగితే వ్యక్తుల జీవితాలు ఎంత వేగంగా అభివృద్ధి చెందుతాయో చెప్పడానికి ఇదే ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో రూ. 4 వేల పెన్షన్లను తల్లికి వందల ద్వారా ఒక విద్యార్థికి రూ .15 వేలు



ప్రమాణ స్వీకారం చేస్తున్న కొల్లిపర పిఎసిఎస్ ఛైర్మన్‌లు, సభ్యులు, వేదికపైన ఎంపి పెమ్మసాని తదితరులు

అన్నదాత సుఖీభవ పథకం, తదితర పథకాల ద్వారా మరిన్ని నిధులను ఖర్చు చేస్తున్నాము అని తెలిపారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ యూరియా ఎరువులు రైతాంగ సమస్యలపై చంద్రబాబునాయుడు ఎలా స్పందించారు, గత ప్రభుత్వంలో నాయకులు ఎలా స్పందించారనేది ప్రజలు ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. ఒక్క ఛాన్స్ అని నమ్మి 2019లో చేసిన తప్పిదానికి కోట్లకు చేరిన భూముల ధరలు, ఒక్కసారిగా పడిపోయి పరిస్థితి ఏర్పడిం దన్నారు. కూటమి ప్రభుత్వం వల్ల భూముల ధరలు, రైతులు భవిష్యత్తు బాగుపడ్డాయని తెలిపారు. అనంతరం పిఎసిఎస్ ఛైర్మన్‌గా భీమవరపు చిన్న కోటిరెడ్డి, సభ్యులుగా భీమవరపు కిషోర్ రెడ్డి, గుది బండి పద్మ , అత్తోట పిఎసిఎస్ ఛైర్మన్‌గా కొట్టూరు ఆంజనేయులు సభ్యులుగా దేశపోయిన శివ గోపి, పెద్ది శెట్టి వరప్రసాద్‌తో డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ రామారావు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లేశ్వరరావు, డి సి ఎం ఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు దుగ్గిరాల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి కొల్లిపర అత్తోట సీఈఓ గుదిబండి శివ నాగిరెడ్డి గణిపిశెట్టి విజయభాస్కర్ టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నరు.

7వ రోజుకు ఎం.బుక్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి

తాడేపల్లి ఎం బుక్ కార్మికులను నైట్ డ్యూటీలో కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరుగుతున్న నిరసన దీక్ష కార్యక్రమం గురువారం నాటికి ఏడవ రోజుకు చేరింది. దీక్షలకు మద్దతు తెలిపి సిఐటియు నాయకులు బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎం బుక్ కార్మికులను పగలు డ్యూటీలకు రావాలని కాంట్రాక్టర్ల ఒత్తిడి తీసుకురావడం దారుణమైన అన్నారు. దీనివలన కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వెంటనే కార్పొరేషన్ అధికారులు స్పందించి నైట్ డ్యూటీ లను కొనసాగించాలని కోరారు. నాలుగు సంవత్సరాల క్రితం చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని కోరారు. పగలు డ్యూటీలు చేస్తే మాత్రం 21 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జయమ్మ,



ఎం బుక్ కార్మికుల నిరసనలో మాట్లాడుతున్న నాయకులు బి వెంకటేశ్వర్లు

కనకదుర్గ, పార్వతి, వాసంతికుమారి తదితరులు పాల్గొన్నారు.



387 రోజులుగా ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

న్యాయంగా తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 387వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయ కుడు కే స్టీవెన్, బూరగ అంకయ్య, బిసూర్యప్రకాష్ ప్రారంభిం చారు. ఈ రోజు దీక్షల్లో కొర్రపాటి ఆదినారాయణ, ముసలా సాంబశివరావు, షైక్ సుభాని, దామవరపునాగేశ్వరావు, ఏను గులసాంబయ్య కూర్చున్నారు. కార్యక్రమం లో వై. రమాదేవి, ఎం శారదా,బి నవనేతమ్మ, వేములలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ కార్మికులకు క్రిస్టమస్ శుభాకంక్షాలు తెలియచేస్తూ, మరింత పట్టుదలగా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని కార్మికులను కోరారు.



ఏపీ ఎస్ఆర్ఎంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోలాహలంగా మారిన విశ్వవిద్యాలయ ప్రాంగణం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. సుమారు 300 మందికి పైగా పూర్వ విద్యార్థులు సమావేశానికి హాజరు కావడంతో వర్సిటీ ప్రాంగణం కోలాహలంగా మారింది. ఉత్సాహభరిత వాతావరణంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ సమ్మేళనాన్ని ప్రారంభించారు. జాతి ప్రయోజనాలను కాంక్షిస్తూ దేశ, రాష్ట్ర పురోభివృద్ధికి దోహదపడాలని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ విద్యార్థులకు సూచించారు. జ్ఞాపకాల దొంతరలను నెమరు వేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టే కార్యక్రమంగా సమ్మేళనాన్ని అబివర్ణించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. కళలు, క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆవార్డులు, బహుమతులను అందజేశారు. నూతన అంకుర సంస్థలను స్థాపించి పారిశ్రామిక రంగలో కృషి చేస్తున్న పేయలి ఇంద్ర కిరణ్ కుమార్, కొమ్మినేని గీతికలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు లభించాయి. రవితేజరెడ్డి. వి ప్రణవిలకు అంకుర సంస్థల పురస్కారాలు లభించాయి. ఉత్తమ ఫ్యాకల్టీలుగా ఎంపికైన డాక్టర్ గంగిరెడ్డి, డాక్టర్ బనిచందన్స్, డాక్టర్ మణికందన్, డాక్టర్ ప్రధాని బసులకు ఆవార్డులను ప్రకటించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, డీన్ డాక్టర్ విష్ణుపథ్, స్టూడెంట్స్ అఫైర్స్ డైరెక్టర్ మేజర్ గురు ప్రీత్ సింగ్ నారంగ్, పూర్వవిద్యార్థుల సంఘం ప్రెసిడెంట్ ఇంద్రకరణ్ పాల్గొన్నారు.



జిల్లాలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఆంధ్రా రోమ్‌గా ప్రసిద్ధి గాంచి ఫిరంగిపురంలోని బాలయేసు కెథడ్రల్ దేవాలయం, క్రీస్తు జయంతి వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శతాబ్దాల చరిత్ర, ఆకాశాన్ని తాకే గోపురాలు, విద్యుత్ కాంతుల నడుమ ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటనున్నాయి. సుమారు140 సంవత్సరాల క్రితం (1885లో) నిర్మితమైన ఈ దేవాలయం నిర్మించారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు క్రిస్మస్ పండుగను గురువారం క్రైస్తవ సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు .మండల వ్యాప్తంగా చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. దైవ ప్రభువులు ఏసుక్రీస్తు సందేశాన్ని ప్రజలకు వివరించారు. క్రైస్తవ సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు సాంప్రదాయ క నూతన వస్త్రాలు ధరించి సంతోషాన్ని పంచుకున్నారు. క్రైస్తవ ఆలయాలను విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు. దుగ్గిరాలలో విద్యుత్ అలంకరణలు సినిమా సెట్టింగులను తలదనే విధంగా ఆలరించాయి.



కుంచనపల్లిలో

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో క్రీస్తు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగే క్రిస్మస్ వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. గ్రామంలో మతసామరస్యాన్ని పాటిస్తూ, అన్ని మతాల , వివిధ సామాజిక వర్గాల ప్రజలు గ్రామంలోని ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చి లో ప్రార్థనలు నిర్వహించడం గ్రామంలో ప్రతి సంవత్సరం ప్రత్యేకతను చాటుకుంటుంది. చర్చి సంఘ పెద్దలు విద్యుత్ దీపాలతో, రంగురంగుల జండాలతో చర్చికి అలకరణ చేశారు. క్రైస్తవ సోదర, సోదరీమణుల తో పాటు అన్ని మతాల ప్రజలు కూడా క్రైస్తవ భక్తి గీతాలు ఆలాపించడం , ప్రార్థనలు చేయడం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తుంది. ఈ వేడుకలలో ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చ్ పాస్టర్ డి. రూబెన్ , సంఘ పెద్దలు బిరుదు గడ్డ లోకయ్య, నల్లపు రాంబాబు, నల్లపు డేవిడ్, గంగోలు వెంకయ్య, కోలంటి మహేశ్వర రావు, మారుమాక అబ్రహం, గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి - కొల్లిపర

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయా చర్చిలలో పండగ వాతావరణం నెలకొంది కొల్లిపరలోని సాల్వేషన్ ఆర్మీ చర్చ్ లూథరమ్ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందరరేగా మత గురువులు క్రీస్తు జన్మ వ త్తాంతాన్ని శాంతి సందేశాన్ని వివరించారు కీర్తనలు ఆరాధనలతో ప్రార్థన మందిరాలు మారుమోగాయి ప్రతి ఒక్కరూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బోస్ రోడ్డులోని లూథరన్ క్రీస్తు దేవాలయంలో ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. పలు దేవాలయాలలో ఉదయం 7 గంటల నుంచి ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. పట్టణ నలుమూలలనుంచి ప్రార్థనపరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లూథరన్ క్రీస్తు దేవాలయంలో ప్యారిష్ పాస్టర్ రెవరెండ్ దేవరపల్లి ఏసురత్నం, అడిషనల్ పాస్టర్లు రెవరెండ్ ఎం వి వి ప్రకాష్ బాబు, రెవరెండ్ డి సాల్మన్ రాజు, రెవరెండ్ పి డేవిడ్ ఇమ్మానియేల్ క్రిస్మస్ సందేశం ఇచ్చారు.





చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

సీఎం సహాయ నిధిని సద్వినియోగింకోవాలి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. గురువారం నరసరావుపేట నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు 23 మంది లబ్ధిదారులకు రూ.12.60 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూనే ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధుల బారిన పడి చికిత్స పొందిన పేదలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో నరసరావుపేట నియోజకవర్గంలో 7 కోట్ల మేర ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా,టిడిపి రొంపిచర్ల మండల ప్రధాన కార్యదర్శి గాడిపర్తి సురేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలిగా ముంతాజ్

ప్రజాశక్తి - పెదకూరపాడు



టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలుగా పెదకూరపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ షేక్ ముంతాజ్ ను నియమించారు. మండలంలోని పాటిబండ్ల గ్రామానికి చెందిన బాలయ్యను జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించారు. పెదకూరపాడు గ్రామానికి చెందిన నాదెండ్ల శ్రీ రూప కల్పనకు టిడిపి జిల్లా కార్యదర్శిగా నియమించారు. వారిని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సానుభూతిపరులు అభినందనలు తెలిపారు. పదవులు పొందిన వారు మాట్లాడుతూ నియామకానికి సహకరించిన పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కు, నియోజవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఇచ్చిన బాధ్యతను శక్తి మేరకు పనిచేస్తామన్నారు.



విరాళాలు అందజేస్తున్న స్థానికులు

దేవాలయ పునర్నిర్మాణానికి విరాళాలు

ప్రజాశక్తి - బెల్లంకొండ

కోళ్లూరు శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానము పునర్నిర్మాణానికి గురువారం పలువురు విరాళాల అందజేశారు. విరాళాలు అందజేసిన వారిలో ఉయ్యందన గ్రామానికి చెందిన అందే సత్యనారాయణ లక్షా ఐదు వేల 16 రూపాయలు రాజుపాలెం గ్రామానికి చెందిన ఆకుల గోపీనాథ్ 50వేల 136 రూపాయలు గుంటూరుకు చెందిన తాడిబోయిన పద్మావతి 50,146 రూపాయలు తాడికొండ గ్రామానికి నర్రా చంద్రమౌళి 5016 రూపాయలు మరియునాగిరెడ్డి పాలెం చెందిన సింగారెడ్డి రామిరెడ్డి 20016 రూపాయలు చైర్మన్ ఆస్తుల జగన్‌కి అందించారు. కార్యని ర్వాహణాధికారి సనిమెళ్ళ కోటిరెడ్డి రసీదులు పాస్ చేశారు. కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు వెంకట నరసింహా చార్యులు ప్రధాన అర్చకులు అనంత ఆచార్యులు జూనియర్ అసిస్టెంట్టి జాలయ్య, తదితరులు పాల్గొన్నారు.





ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గన్న ఎమ్మెల్యే జూలకంటి, నల్లగార్లపాడులో పాస్టర్ ప్రేమరాజు దంపతులకు సన్మానం, దుర్గిలో క్రిస్మస్ పార్థనల్లో పాల్గొన్న మహిళలు

సమాజంలో ప్రేమ, కరుణ, శాంతిని నింపాలి : ఎమ్మెల్యే జూలకంటి

ప్రజాశక్తి - మాచర్ల

సమాజంలో ప్రేమ, కరుణ, శాంతిని నింపాలని కోరుకుంటు న్నట్లు శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. క్రీస్తు జన్మించిన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మాచర్ల పట్టణం మెయిన్ రోడ్డులోని లూథరన్ చర్చిలో క్రైస్తవ సంఘాలతో కలసి ఎమ్మెల్యే జూలకంటి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, క్రీస్తు సందేశాన్ని అందించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో గురువారం క్రిస్మస్ పండుగ వేడుకలు క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలో అన్ని గ్రామాలలో విద్యుత్ దీపాలతో చర్చిలను, చర్చిలలో క్రిస్మస్ ట్రీలను అలంకరించారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజు పురస్కరించుకుని జరుపుకునే ఈ పండుగ విశిష్టత గురించి వివరించి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు పై ఆలపించిన గేయాలు, క్రిస్మస్ తాత వేషధారణలు ఆకట్టుకున్నాయి. రొంపిచర్లలో గల ఎఇఎల్, బైబిల్ ఫెయిత్ లూథరన్, చర్చిలలో ఏసు మహిమ ప్రార్థనా మందిరం, వడ్లమూడివారిపాలెం లోగల ఏసుక అపా ప్రార్థన మందిరంలో, సంతగుడిపాడు గ్రామంలో గల తండ్రి సన్నిధి చర్చలో,నల్లగార్లపాడు పరిశుద్ధ లూథరన్ చర్చిలలో, మిగిలిన గ్రామాల్లో గల చర్చిలలో ఈ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. నల్లగార్లపాడు గ్రామంలో గల పరిశుద్ధ లూథరన్ చర్చి పాస్టర్ ప్రేమరాజు దంపతులను సంఘం పెద్దలు, సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి వారి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం ఆయా చర్చిలలో అన్నదానం చేశారు.

ప్రజాశక్తి - దుర్గి

నేడు రక్షకుడు మీ కొరకు పుట్టి యున్నాడు, ఈయనే ప్రభు వైన యేసుక్రీస్తు అని ఏ.ఇ.యల్.సి మాజీ మోడరేటర్ బిషప్, దుర్గి స్థానిక సంఘ కాపరి రెవ. డేగల యోహాను అన్నారు. గురువారం మండలం లోని ఏ ఇ యల్ సి, ఆర్ సి యం, బాప్టిస్ట్, పెంతికోస్తూ, హోసన్నా, చర్చి ఆఫ్ క్రై స్ట్, ఫైయిత్ ప్రేయర్ చర్చి, కృపా మినిస్ట్రీస్ వివిధ రకాల డినామి నేషన్స్ సంబందించిన చర్చీలలో ఆరాధన కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా సంఘ పెద్దలు నిర్వహించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముటుకూరు పాస్టర్ రెవ కటికల యేసు దానం, దుర్గి ఆర్.సి.యంఫాదర్ అంథోని, చర్చి ఆఫ్ క్రైస్ట్ బ్రదర్. కందుకూరి అక్కులు సందేశం అందించారు. సండే స్కూల్స్ పిల్లలు, స్త్రీల సమాజంతో పలు రకాల భక్తి గీతాలతో పాటు సాంసఅతిక కార్య క్రమాలు చేపట్టి అలరింపజేశారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సభకు పట్టణ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా యర్రం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీసిసి కార్యదర్శి వేదాద్రి, సీనియర్ నాయకులు షేక్ చాంద్ బాషా, కొత్త లక్ష్మీయ్య, లోక్ జనశక్తి పార్టీ జె.విజయ్‌కుమార్, డి.కోటేశ్వ రావు, జె.లక్ష్మీనారాయణ, కె.అంథోని, ఎస్.మోహనరావు, జెట్టి శేఖర్, జె.పాల్‌రాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెంటచింతల

ద్వేషాన్ని తొలగించి, ప్రేమ శాంతిని వ్యాపింప చేయడం, ఇతరులను క్షమించడం, మానవుడు తన హృదయాన్ని క్రీస్తుకు సమర్పించడమే నిజమైన క్రిస్మస్ అని కానుకమాత దేవాలయ విచారణా గురువులు వైఎల్ మర్రెడ్డి అన్నారు. బుధవారం అర్ధరాత్రి బాల ఏసుకు ఆహ్వానం పలుకుతూ నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. లూథరన్ చర్చితో పాటు ఇతర క్రైస్తవ చర్చీలన్నీ విద్యుత్ దీపకాంతులతో ప్రకాశించాయి. భక్తులు వేలాది మంది ప్రార్థనామందిరాలకు తరలివచ్చారు. క్రిస్మస్ పండుగను స్వాగతిస్తూ తొలుత కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గురువులు చాట్ల మరియదాసు,, ఎలీషా రాజ్ ,సహాయ గురువులు ప్రసన్నకుమార్,కన్యాస్త్రీలు, విశ్వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం విజయపురిసౌత్ లోని పుణ్యక్షేత్రమైన సాగరమాత దేవాలయంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం దివ్యబలి పూజ కార్యక్రమం నిర్వహించారు. విచారణ గురువులు జోసెఫ్ బాలసాగర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శణీయ మన్నారు. కార్యక్రమంలో ఫాస్టర్‌లు కిరణ్ కుమార్, అనిల్ కుమార్, కట్టా రాజు, ఇన్నారెడ్డి, మరియదాసు, శౌర్రాజు, చందు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- ఈపూరు

స్థానిక ఆంధ్ర ఇవాంజలికల్ లూథరన్ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.రెవ. జాన్ మోజేష్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి ని విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించారు. ప్రార్థనలలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రాపర్ల మురళి, బొల్లా సుబ్బారావు, సంఘస్తులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -వినుకొండ

స్థానిక నరసరావుపేట రోడ్డులోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్ నందు క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదర, సోదరిమణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గన్నారు. అనంతరం క్రైస్తవ సోదర సోదరీమనులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, క్రైస్తవ సంఘ పెద్దలు పాల్గొన్నారు.






జ్ఞాన్ రాజ్ పాల్ కు తినిపిస్తున్న మాజీ ఏమ్మల్యే యర్రం, రెంటచింతల కానుకామత దేవాలయంలో క్రిస్మస్ సందేశాన్నిస్తున్న ఫాదర్ మర్రెడ్డి, సాగరమాత ఆలయంలో క్రిస్మస్ సంబరాలు

"జీవీ"మాట ఇచ్చారు.. బోర్లు వేశారు..

ప్రజాశక్తి - బొల్లాపల్లి (వినుకొండ)

తనను ఎన్నుకున్న ప్రజలకు అందుబాటులో ఉండటమే కాకుండా వారి కష్టసుఖాలు తెలుసుకునేందుకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజలు అందించే అర్జీలు స్వీకరించడమే కాకుండా వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రభుత్వ చీఫ్ జీవీ ఆంజనేయులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. నూజెండ్ల మండలం తలార్లపల్లి గ్రామంలో తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీ కృష్ణ యాదవ్‌తో కలిసి ప్రజా దర్బార్‌లో అర్జీ సమర్పించారు. అర్జీ స్వీకరించిన చీఫ్ విప్పు జీవి ఆంజనేయులు బోర్లు వేయిస్తామని గ్రామస్తులకు మాట ఇచ్చారు. రెండు వారాల వ్యవధిలోనే తలార్లపల్లి గ్రామం నీటి సమస్యకు మూడు బోర్లు వేయించి పరిష్కారం చూపారు. త్వరలోనే బోర్లకు చేతి పంపులు బిగించి అందుబాటులోకి



తలార్లపల్లిలో బోర్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్న నాయులు

తీసుకొస్తామని మీసాల మురళీ కృష్ణ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి కుంట కోటిరెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ స్టేట్ డైరెక్టర్ మోతడక వీరాచారి, మాజీ సర్పంచ్ ఆళ్లగరవారెడ్డి, జక్కిరెడ్డి అబ్బిరెడ్డి, బైలడుగు తులసి రావు, మాదాల, ఎలమంద, గ్రామ పార్టీ అధ్యక్షులు గడిపూడి ఏసురత్నం వినుకొండ నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఏకేశ్వరరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నూనత క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

దుర్గి మండలం ధర్మవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ని మాచర్ల పట్టణంలోని వైసిపి కార్యాలయంలో పల్నాడు జిల్లా వైసిపి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమా మాట్లాడుతూ నూతన సంవత్సరం సమాజంలోని అందరికి మేలు జరగాలని భగవంతుడ్ని ప్రార్ధిస్తున్నట్లు చెప్పారు. పార్టీ కష్టకాలంలో వెన్నంటి వున్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతులు తెలిపారు. వైసిపి కార్యకర్తలు ధైర్యంగా వుండాలని, ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. క్యాలెండర్ రూపొందించిన ధర్మవరం యూత్ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనాధ శవాలు @ షేక్ మస్తాన్‌వలి

ప్రజాశక్తి- తాడేపల్లి

అతని పేరు షేక్ మస్తాన్ వలి.. తాడేపల్లి పట్టణంలోని నులకపేట అతను నివాసం.. ఎంటీఎంసీ లో పారిశుద్ధ్య కార్మికు నీగా పని చేస్తున్నాడు.. తాడేపల్లి ప్రాంతంలో అనాధ శవాలకు ఆపద్బాంధవుడు లాగా మస్తాన్ వలి పట్టణ ప్రజల అందరితో పాటు అటు పోలీసు అధికారులకు, ఇటు ఎంటిఎంసి అధికారులకు సుపరిచితమే. ముఖ్యంగా అనాధ శవాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఆయన నిలిచారంటే అతిశయోక్తి లేదు. సహజంగా శవం అంటేనే సమాజంలో కొంతమంది దగ్గరికి కూడా పోరు. దూరం నుండి చూసి వస్తారు. అటువంటిది మస్తాన్ వలి కుళ్ళిపోయిన శవాలను కూడా తన చేతులతో పట్టుకొని, గుడ్డతో మూటగట్టి కృష్ణా నదిలో నుండి బయటకు తీసుకొస్తారు. నది మధ్యలో ఉన్న శవాలను సైతం నదిలో ఈదుకుంటూ రోడ్డుకు చేరుస్తారు. ఒక్కోసారి గుర్తు తెలియని శవాలు కృష్ణా నదిలో 15 రోజుల నుండి 30 రోజుల వరకు కూడా నీళ్లలో నాని పాడైపోయి ఉంటాయి. శవాలు డికంపోజర్ అయి దుర్వాసన వెదజల్లుతుంటుంది. శవం చుట్టూ బ్యాక్టీరియా పెద్ద ఎత్తున చేరి ఉంటుంది. అటువంటి శవాలను సైతం ఒడ్డుకు చేర్చడంలో మస్తాన్ వలి దిట్ట. ఒక్కోసారి శవాల కున్న చర్మం ఊడిపోయి ఎముకల గూడు మాత్రమే మిగిలి ఉంటుంది. ఇటువంటి విషపు పరిస్థితుల్లోనూ తన విధి నిర్వహణ యధావిధిగా కొనసాగిస్తాడు. రోడ్డుమీద యాక్సిడెంట్ అయితే ఒక్కోసారి మ అతదేహాలు గుర్తుపట్టలేని విధంగా చల్లాచెదురుగా పడి ఉంటాయి. అటువంటి మ అతదేహాలను సైతం ఒక గుడ్డలో మూటగట్టి తాడేపల్లి పోలీస్ స్టేషన్‌కు, అక్కడనుండి మంగళగిరి మార్చురీకి తరలించే దాంట్లో కీలకంగా వ్యవహరిస్తాడు. ప్రస్తుత ఉరుకుల పరుగుల ప్రపంచంలో కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు నేపథ్యం, నయం కానీ దీర్ఘ రోగాలు, తదితర కారణాలతో అనేకమంది క్షణికావేశంతో తనువు చాలిస్తున్నారు. అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయంతో ఆత్మహత్య మార్గం అనుకొని కృష్ణా నదిలో దూకి బలవన్మరణానికి పాల్పడుతున్నారు. అలా మ అత్యువాత పడ్డ శవాలను నదిలో నుంచి బయటకు తీయాలంటే మస్తాన్ వలి పోలీసులకు వెంటనే గుర్తుకు వస్తాడు. అర్ధరాత్రి అయినా, అపరాత్రైన ఆయన ఇంటి ముందు పోలీస్ జీప్ ఆగిందంటే, మస్తాన్ వలి కి పని పడ్డట్టే. వెంటనే పోలీస్ జీపు ఎక్కి తన కర్తవ్యాన్ని చక్కపెట్టేస్తాడు. శవం మొత్తం కుళ్లిపోయి ఉంటే నదిలోనే గొయ్యి తీసి పాతిపెట్టేస్తాడు. ఈ పనులు పూర్తి చేసిన అనంతరం ఇంటికి వెళ్లి ఉప్పు, పసుపు కలిపిన నీటితో స్నానం చేస్తాడు. ఇలా చేయటం వల్ల బ్యాక్టీరియా లాంటి క్రిములు తన శరీరానికి దరి జార వని చెబుతాడు. మస్తాను వలి కి ఈతకాల నాని, జయంతి రాంబాబు, ఓ శివ ఈ పనులు కుసహకరిస్తారు. తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో క అష? నది ఉండటం వల్ల నెలకు5 నుండి10 శవాలు వస్తుంటాయని మస్తాన్ వలి చెప్పారు. ఒక్కో నెలలో శవాలు రాణి సందరరే ఉంటుందని తెలిపాడు. ఏది ఏమైనా అనాధ శవాలకు ఆపద్బాంధవుడిలా పనిచేస్తున్న మస్తాన్ వలికి ఒక లైక్ ఇద్దామా...

కృష్ణా నదిలో శవం.. మస్తాన్‌కు పోలీస్ ఫోన్



మస్తాన్ వలికి కష్టం వచ్చింది

ఎంటిఎంసి అధికారులకు, పోలీస్ అధికారులకు పిలిచిన వెంటనే స్పందించే మస్తాన్ వలికి కష్టం వచ్చి పడింది. పారిశుద్ధ్య కార్మికు నీగా విధులు నిర్వహిస్తున్న మస్తాన్ వలి 60 సంవత్సరాలు పైబడ్డాయని ఎం టి ఎం సి అధికారులు విధుల నుంచి తొలగించారు. నెలకు రూ 22000 జీతం పొంది తనకు ప్రస్తుతం ఇల్లు గడవడం కష్టంగా ఉందని తెలిపారు. తనను పనిలో కొనసాగించాలని ఎంటిఎంసి అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం రాలేదని చెప్తున్నాడు. తన స్థానంలో తన కుమారుడికి అవకాశం ఇస్తామని తెలిపారని చెబుతున్నాడు. నదిలో నుండి శవాన్నితీస్తే పోలీస్ అధికారులు రూ200, ఎంటీఎంసీ అధికారులు మరో రూ200 ఇస్తారని తెలిపాడు. ప్రస్తుతం అరకొరగా వచ్చిన ఆ డబ్బులతోనే జీవితాన్ని కొనసాగిస్తున్నట్టు వెల్లడించాడు.



వృద్ధ పాస్టర్ ఆనందరావు సన్మానిస్తున్న రమేష్ బాబు

శతాధిక వృద్ధ పాస్టర్ ఆనందరావుకు సత్కారం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి మన్నెం వారి వీధిలో క్రిస్మస్ పర్వదినాన్ని పరిష్కరించుకొని 99 సంవత్సరాలు వయసు ఉన్న రిటైర్డ్ పాస్టర్ ఆనందరావును ఆయన నివాసంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు ఘనంగా సత్కరించారు. పాస్టర్ ఆనందరావుకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి, నూతన వస్త్రాలు, పండ్లు అందజేశారు. మన్నెం వెంట టీడీపీ కార్యదర్శి భైరబోయిన శ్రీనివాసరావు ఉన్నారు. అదేవిధంగా నిడమర్రులో ఏసోబు అనే ప్రభు విశ్వాసుడిని కూడా సత్కరించి నూతన వస్త్రాలు అందజేశారు.

ప్రజల మధ్యన క్రిస్మస్ తాత

ప్రజాశక్తి - తాడేపల్లి



గురువారం వేకువ జామున తెలతెల వారుతుండగానే ప్రజల మధ్యకు బహు మతులు తీసుకొని క్రిస్మస్ తాత విచ్చేశారు. పేదలందరూ అత్యంత ఉత్సాహంగా జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా సీతానగరంలోని బోటి వద్ద గల పుష్కర బాధితుల పేదల ఇళ్లవద్ద ప్రజల మధ్యలో క్రిస్మస్ తాత ప్రత్యక్ష మయ్యాడు. ఆనందోత్సవాలతో ఆ ప్రాంతంలోని ప్రజలు క్రిస్మస్ పండుగను జరుపుకున్నారు. సిపిఎం కేఎల్ రావు కాలనీ కార్యదర్శి మేరీ కార్యక్రమానికి నేత అత్వం వహించారు.

ప్రేమ, వినయం, దీనత్వమే క్రీస్తు సందేశం : డాక్టర్ అనూష

ప్రజాశక్తి - మంగళగిరి



శాంతి దూత మినిస్ట్రీస్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

క్రీస్తు సందేశాల్లో ప్రధానమైనది ప్రేమ, వినయం, దీనత్వం ప్రధానమైనవని మంగళగిరి ఇందిరానగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ పి.అనూష అన్నారు. పట్టణంలోని శాంతిదూత మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సైమన్ మెమోరియల్ ప్రేయర్ హాల్ ప్రాంగణంలో గురువారం ఉదయం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గని మాట్లాడేరు...సమ సమాజానికి ఆధ్యాత్మిక వాతావరణం ఎంతో దోహద పడుతుందని డాక్టర్ అనూష అన్నారు.. సెల్ ఫోన్స్, సోషల్ మీడియా కాలుష్యం నడుమ నేటి యువత ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయలేక పోతుందని ఆమె అన్నారు.. క్రిస్మస్ వంటి పండుగలు సమాజంలో మార్పు తేవడానికి ఉపయోగ పడాలని డాక్టర్ అనూష ఆకాంక్షించారు. మరో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రముఖ వైద్యులు డాక్టర్ గోలి రామమోహనరావు మాట్లాడుతూ.. ధ్యానం, ప్రార్ధన మనిషి అధ్యాత్మికత మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుందని అన్నారు.. ఈ వేడుకల్లో క్రిస్మస్ సందేశాన్ని కె.నోవా సైమన్ అందించారు. వేదిక పై పేదలకు ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్ అనూష ను, డాక్టర్ గోలి, మినిస్ట్రీస్ ప్రతినిధి కె.కవిత సత్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండరు ను ఆవిష్కరించారు. ఇంకా డాక్టర్ నిఖిల్ జాషువా తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నిర్వహణపై తహశీల్దార్ సంతృప్తి

ప్రజాశక్తి- తాడేపల్లి



మాట్లాడుతున్న తహశీల్దార్ సీతారామయ్య

స్థానిక తహశీల్దార్ డి.సీతారామయ్య పట్టణంలోని నెహ్రూ బొమ్మ సెంటర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో అమలు జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు మార్చి 16 నుండి పరీక్షలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో విద్యా శక్తి మరియు 100 రోజుల సంసిద్ధత కార్యక్రమం గురించి 10వ తరగతి ప్రతి సెక్షన్ కు వెళ్లి విద్యార్థుల నుండి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. చదువుకోడానికి వీలుగా అన్ని ఏర్పాట్లు బాగా ఏర్పాటు చేశారు అధ్యాపక వర్గాన్ని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ముస్తాబవడానికి అద్దాలు దువ్వెనలు తాల్కం పౌడర్,నైల్ కట్టర్లు విడివిడిగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఏర్పాటు చేశామని, ఇతర ప్రభుత్వ పథకాలన్నీ పాఠశాలలో సుజావుగానే జరుగుతున్నాయని వివరించారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఒకేషనల్ ఉపాధ్యాయులు అందరి సమిష్టి కృషితో ఎక్కువమంది విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న టిడిపి నాయకులు

కొనసాగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి బోగి ఎస్టేట్‌లోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 ఐదవ రోజు నాలుగు జట్టుల మధ్య రెండు మ్యాచ్ లను నిర్వహించారు,మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి ఏటా మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ, ఎంపీఎల్ -4లో నేడు లెజెండ్స్ లెవెన్, సంజయ్ సీసీ జట్టుల మధ్య నిర్వహించిన మ్యాచ్‌లో సంజయ్ సీసీ జట్టు విజయం సాధించగా, క్లాసిక్ లెవెన్, వైడ్ బాల్ వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో వైడ్ బాల్ వారియర్స్ టీమ్ విజయం సాధించింది. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన క్రీడాకారుడుకి మాన్ అఫ్ ది మ్యాచ్ ట్రోఫీ, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో 3 వేల రూపాయల నగదు బహుమతి అందజేసిన కూటమి నాయకులు.

టిడిపి పల్నాడు జిల్లా పార్లమెంటరీ సెక్రటరీగా జానీ బాషా

ప్రజాశక్తి - మాచర్ల



స్థానిక 26వ వార్డు మాజీ టిడిపి కౌన్సిలర్ షేక్ జానీ బాషాను టిడిపి పల్నాడు జిల్లా పార్లమెంటరీ సెక్రెటరీగా పార్టీ నియమించింది. ఈ సందర్భంగా జానీ బాషా మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలని, తనకు ఇచ్చిన అవకాశాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తానని, ప్రభుత్వ పార్టీ ప్రతిష్టను పెంచేలా పనిచేస్తానని పేర్కొన్నారు. జానీ బాషాకు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.



మొక్కలు నాటుతున్న విద్యార్థులు

సాతులూరులో ప్రత్యేక ఎన్ఎస్ఎస్ కార్యక్రమం

ప్రజాశక్తి - నాదెండ్ల

తిరుమల సాంకేతిక కలశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో, ఎన్ఎస్ఎస్ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగాకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ మాట్లాడుతూ పర్యావరణం పచ్చదనం అనేది మొక్కలు పెంచుట ద్వారా కలుగుతుందని, దాని యొక్క అవశ్యకతను వివరించారు. మొక్కలు పెంచడంతో స్వచ్ఛమైన గాలి లభిస్తుందని, దీంతో ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విభాగ అధిపతులు హనుమంత రావు మరియు కాంతికుమార్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఇస్రో శాస్త్రవేత్తలకు అవగాహన సంస్థ అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

మొదటిసారి అతిభారీ ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టి ఇస్రో తన సత్తా చాటుకుందని అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఎల్‌విఎం-3 ఎం-6 రాకెట్ సాయంతో అమెరికాకు చెందిన 6100 కిలోల బ్లూ బర్డ్‌బ్లాక్-2 ఉపగ్రహాన్ని శ్రీహరికోట నుండి ఇస్రో శాస్త్రవేత్తలు దిగ్విజయంగా నింగిలోకి పంపారని అన్నారు. 52 రోజుల వ్యవధిలోనే రెండు ప్రయోగాలను అనుకున్నట్లుగా పూర్తి చేయటం మన ఇస్రో శాస్త్రవేత్తల సమర్థతకు తార్కాణం అన్నారు. అయిదు దశాబ్దాల క్రితం సొంత శాటిలైట్ సాంకేతికత లేని ఇండియా దార్శనిక శాస్త్రవేత్తల కృషితో అంతరిక్ష రంగంలో వడివడిగా అడుగులు వేసిందని, అనతి కాలంలోనే 104 ప్రయోగాలు చేపట్టిందన్నారు. ప్రయోగాలలో వందశాతం సక్సెస్ రేట్ సాధించటం, సంక్లిష్ట ప్రయోగాలను సునాయాసంగా చేయగలవనే నేర్పును సొంతం చేసుకోవటం ఇస్రో ప్రత్యేకత అని అన్నారు.

స్వాతంత్ర్య సమరయోధురాలు ముప్పాళ్ల అరుంధతిదేవి కన్నుమూత

ప్రజాశక్తి-గుంటూరు



గాంధీ మహాత్ముని పిలుపు మేరకు 1930 దశకంలో ఉన్నవ లక్ష్మీనారాయణ లక్ష్మీబాయమ్మ, వావిలాల గోపాలకృష్ణయ్యతో పాటు స్వరాజ్యంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధురాలు నోటొక్క సంవత్సరాల ముప్పాళ్ళ అరుంధతి దేవి గురువారం తెల్లవారుజామున స్థానిక పలకలూరు రోడ్డు సత్య మౌంట్ ఎడ్జ్ అపార్ట్మెంట్స్ స్వగ హములో కన్నుమూశారు. ఈ సందర్భంగా ఆమె మనుమడు హైకోర్టు న్యాయవాది కవివరపు పట్టాభిరాముడు మాట్లాడుతూ విద్యావంతురాలైన అరుంధతి దేవి పెద్దబాల శిక్షతోపాటు రామాయణ, భారత, భాగవతాలను వల్లే వేసే వారిని చెప్పారు. ఎనిమిది మంది సంతానంతో 15 మంది మనుమళ్లు 15 మంది మనుమరాళ్లతో అరుంధతి దేవి సంపూర్ణ జీవితం గడిపారని పట్టాభిరాముడు తెలియజేశారు.



విగ్రహ ఏర్పాటుతో రాజధానికి మరింత గుర్తింపు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అమరావతిలో అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహావిష్కరణకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గము నుండి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. గుంటూరు లాడ్జి సెంటర్ నుండి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారి ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున తరలివెళ్లారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావులు ఎన్డీయే కూటమి నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అమరావతికి బయలుదేరిన బస్సులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా రాజధానికి మరింత గుర్తింపు వస్తుందన్నారు. ప్రధానిగా మాత్రమే కాకుండా సామాజిక సంస్కర్తగా, రచయితగా, భారతరత్నగా భారతదేశానికి ఆయన అందించిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివని తెలిపారు. టిడిపి నాయకులు కొమ్మినేని కోటేశ్వరరావు, ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గోద్రేజ్ హైప్రోటీన్ పనీర్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

గోద్రేజ్ జెర్సీ తమ హై ప్రోటీన్ పనీర్‌ను కేవలం రూ.99 ధరకు వద్ద విడుదల చేసిందని సంస్థ మార్కెటింగ్ హెడ్ డి.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్యాక్‌తో 30 గ్రాముల ప్రోటీన్‌ను అందిస్తోందని, నిజమైన పాలతో తయారు చేయబడిన ఈ ప్యాక్ అధిక పోషక విలువలతో కూడిన మృదువైన ఆకృతిని అందించడానికి రూపొందించబడిందని తెలిపారు. గణనీయమైన ప్రోటీన్ లోపం సవాలును ఎదుర్కొంటున్న సమయంలో, ప్రోటీన్ లభ్యతను ప్రతి ఒక్కరికీ చేరువ చేయటానికి ప్రయత్నిస్తూ ఈ ఆవిష్కరణ జరిగిందని తెలిపారు. గోద్రేజ్ జెర్సీ హై ప్రోటీన్ పనీర్ ఆధునిక రిటైల్ చైన్ సంస్థల్లో, సాంప్రదాయ రిటైలర్ల వద్ద అందుబాటులో ఉంటుందని, విస్తృత శ్రేణిలో వినియోగదారుల లభ్యతను నిర్ధారిస్తుందని అన్నారు. ఈ విడుదల గోద్రేజ్ జెర్సీ నిరంతర ఆవిష్కరణ, లభ్యత, విశ్వసనీయ పోషకాహారం పట్ల నిరంతర నిబద్ధతను సూచిస్తుందని తెలిపారు. ప్రీమియం పాల ప్రోటీన్‌ను ఎలా సొంతం చేసుకుంటుందో పునర్నిర్వచిస్తుందని తెలిపారు.

మైనార్టీల ఆస్తుల అన్యాక్రాంతానికి కుట్ర : వైసిపి

ప్రజాశక్తి-కంకిపాడు : కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల నుంచి ముస్లిం ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశగా అడుగులు వేస్తోందని, దానిలో భాగంగా వక్ఫ్ బిల్లుకు సహకరించడమే ఉదాహరణ అని వైసిపి స్టేట్ మైనార్టీ సెల్ జాయింట్ సెక్రటరీ అష్రఫ్ అహ్మద్ అన్నారు. గురువారం యనమలకుదురులోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళగిరి దగ్గర ఉన్న చినకాకాని దగ్గర అంజుమన్ ఎ ఇస్లామియా సంస్థకు చెందిన సుమారు 72 ఎకరాల వక్ఫ్ భూమిని కూటమిలోని పెద్దలకు దారదత్తం చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఇలాంటి ప్రయత్నాలను మానుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్రంలోని అన్ని మైనార్టీలను కలుపుకొని విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి మైనార్టీలను సమన్వయం చేసి న్యాయం పోరాటం చేస్తామన్నారు.







వెంకటపాలెంలో ఘనంగా వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

సిఎం, కేంద్ర మంత్రులు హాజరు



రాజధానిలోని వెంకటపాలెం వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో సహా పలువురు ప్రముఖులు హాజరు అయ్యారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో కలిసి అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం అటల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, మొక్కలు నాటారు. సభా ప్రాంగణంలో వాజ్‌పేయి జీవిత విశేషాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించిన సీఎం చంద్రబాబు, శివరాజ్ సింగ్ చౌహాన్. పలువురు మంత్రులు పరిశీలించారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన సుపరిపాలనా దివస్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు ప్రసంగించారు. కేంద్ర సహాయ మంత్రులు శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు సత్యకుమార్ యాదవ్, పి.నారాయణ, కందుల దుర్గేష్, ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పి,.హరి ప్రసాద్, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, గళ్ళా మాధవి, దూళిపాళ్ల నరేంద్ర, తెనాలి శ్రావణ్‌కుమార్, ఆది నారాయణరెడ్డి, టిడిపి నాయకలు పిల్లి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు. (ప్రజాశక్తి-తుళ్లూరు)





ఎపి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్లు ఎంపిక

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

ఒడిశాలోని భువనేశ్వర్‌లో డిసెంబర్ 27 నుండి 31 వరకు జరుగనున్న 19వ జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ కు ఆంధ్రప్రదేశ్ జట్లు పయనమైనట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఛాంపియన్ షిప్ లో ఆంధ్రప్రదేశ్ బాలుర, బాలికల జట్లు ప్రాతినిత్యం వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. బాలుర విభాగంలో పీ.వి.చిన్వాస్, ఎన్.క్రిష్ ధరణ్ రెడ్డి, వి.జయరాం సంజయ్ (ఎన్టీఆర్ జిల్లా), ఎస్.ఈశ్వర హితేష్, ఎన్.అర్జున్ సాయి, ఎస్.కె.తంజీల్ (కృష్ణాజిల్లా), ఎన్.అవినాష్ (గుంటూరు), ఎమ్.హేమ రామ్ శంకర్ (పల్నాడు జిల్లా), బాలికల విభాగంలో ఏ.శ్రీ వైశాలి, పీ.జాహ్నవి, జి.నిత్య, ఎస్.ఈశ్వరి (ఎన్టీఆర్ జిల్లా), బి.తేజ శ్రీ (కాకినాడ), టి.కృష్ణ సత్య శ్రీ(గుంటూరు), డి.అలియా, కె.కావ్య (అనంతపురం) ఎంపికయ్యారు



టిడ్కో ఇళ్ల వద్ద కొవ్వొత్తుల ర్యాలీ

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తూ స్థానిక నల్లపాడు పోలీసు స్టేషన్ పరిధిలో టిడ్కో ఇళ్ల వద్ద పోలీసులు గురువారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు డిఎస్‌పి భానోదయ ఆధ్వర్యంలో పోలీసులు ప్రజలను కలిసి గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ ప్రాంతంలో ఎవరయినా గంజాయి విక్రయిస్తు న్నట్టు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. విక్రయ దారులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.

